ప్రతీ పౌరునికి రాజ్యాంగమే భద్రత

● గవర్నర్ తమిళిసై ● మన కర్తవ్యాన్ని విస్మరించొద్దు : సీఎం కేసీఆర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాజ్యాంగం ప్రతి పౌరునికి భద్రత కల్పిస్తోందని గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ అన్నారు. రాజ్‌భవన్‌లో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్‌తోపాటు సీఎం కేసీఆర్, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ రాజ్యాంగం దేశ పరిపాలనకు సంబంధించిన విధి విధానాలే కాకుండా భద్రత కల్పిస్తున్నదని పేర్కొన్నారు. జాతిపిత గాంధీజీని గుర్తు చేసుకుంటూ రాజ్యాంగం ప్రకారం ఏ విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నా అవి సామాన్యులకు చేరితేనే నిజమైన ప్రయోజనం కల్గుతుందన్నారు.రాజ్యాంగ దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వ హించి యువతలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పునరుద్ఘాటించారు. అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకుని రాజ్యాంగ నిర్మాతగా ఆయనను స్మరిస్తూ ఏటా నవంబరన్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించాలని కేంద్రం 2015లో నిర్ణయించిందని గుర్తు చేశారు.

రాజ్యాంగ స్ఫూర్తి కాపాడుదాం : కేసీఆర్

రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు, బాధ్యతలతోపాటు మన కర్తవ్యాన్ని భారత పౌరులుగా విస్మరించకుండా రాజ్యాంగ స్ఫూర్తికి పునరంకితమవుదామని సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాజ్‌భవన్‌లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించడంపట్ల హర్షం వ్యక్తం చేసి, గవర్నర్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రపంచం మొత్తం ప్రజాస్వామ్య ప్రస్థానంలో చిన్నచిన్న తేడాలు ఉండొచ్చని, మనదేశంలో రాజ్యాంగం 7 దశాబ్దాలు గా పరిపుష్టంగా కొనసాగుతోందన్నారు. 100 సార్లకుపైగా మార్పులు, చేర్పులకు గురైనప్పటికీ ప్రజలు అవకాశాలను అందుకోవడంలో సంపూర్ణమైన స్వేచ్ఛను కల్పిస్తోందన్నారు.

హైకోర్టు సీజే రాఘవేంద్ర సింగ్ చౌహాన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రవేశికను కేవలం ఒక మంత్రంలాగా జపించకుం డా దానిలో పొందుపర్చిన లక్ష్యాలను సాకారం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో శాసనసభ స్పీకర్ పోచారం, మండలి చైర్మన్ గుత్తా, మంత్రులు హరీష్‌రావు, మహమూద్ అలీ, ఎర్రబెల్లి , ఇంద్రకరణ్‌రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె జోషి, డిజిపి మహేందర్‌రెడ్డి, రాజ్‌భవన్ సెక్రటరీ సురేంద్ర మోహన్, జాయింట్ సెక్రటరీ భవానీ శంకర్, డిప్యూటీ సెక్రటరీ రఘుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగమే సుప్రీం

● అందరూ దానికే కట్టుబడి ఉండాలి: రాష్ట్రపతి రామ్‌నాథ్

● ప్రాథమిక బాధ్యతల నిర్వహణపైనే ప్రాథమిక హక్కులు ఆధారపడి ఉన్నాయి: ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

● హక్కులే కాదు... బాధ్యతలూ నెరవేర్చాలి: ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : రాజ్యాంగమే అన్నింటికన్నా సుప్రీం అని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అభిప్రాయ పడ్డారు. సమాజంలోని అన్ని వర్గాలు రాజ్యాంగ సూత్రాలకు కట్టుబడి ఉండాలన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 70ఏళ్ల అవుతున్న సందర్భంగా మంగళవారం పార్లమెంట్ సెంట్రల్ హాల్లో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ప్రభుత్వంలోని మూడు వ్యవస్థలు సక్రమంగా పరస్పరం గౌరవించుకోవాలి అన్నారు. రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తులు, సమాజంలోని సామాన్య పౌరులు ప్రతి ఒక్కరు రాజ్యాంగానికి విధేయులై ఉండాలన్నారు. సక్రమంగా బాధ్యతల నిర్వహణ ద్వారా అన్ని హక్కులు లభిస్తాయని మహాత్మాగాంధీ అన్నారని వివరించారు. బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తే హక్కుల కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదన్నారు. బాధ్యతలు విస్మరించి హక్కులకోసం పోరాడితే ఉపయోగం లేదన్నారు. రాజ్యాం గమే మనందరికీ ఆదర్శమన్నారు. రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకునేందుకు ఇదొక గొప్ప సందర్భమన్నారు.

బాధ్యతలూ నెరవేర్చాలి: మోడీ

దేశ పౌరులు తమ బాధ్యతలు నిర్వర్తించకుండా హక్కులను సంరక్షించుకోలేరని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అభిప్రాయపడ్డారు. రాజ్యాంగంలో నిర్దేశించిన బాధ్యతలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ప్రధాని మోడీ, లోకసభ స్పీకర్ ఓం బిర్లా సహా కేంద్ర మంత్రులు, ఉభయ సభల సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సెంట్రల్ హాల్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజమంతా తాము నిర్వర్తించాల్సిన కర్తవ్యాలు, బాధ్యతలపై చర్చించాలని పిలుపునిచ్చారు. తమ బాధ్యతలను నెరవేర్చకుండా హక్కులను రక్షించుకోలేరని అభిప్రాయ పడ్డారు. దేశానికి ప్రజలే, బలం, ప్రేరణ లక్ష్యమని స్పష్టం చేశారు.

మన మాటల్లో సమాహేశాల్లో కర్తవ్యాల నిర్వహణ పైనే అత్యధికంగా దృష్టి సారించాలని కోరారు. మహాత్మా గాంధీ ప్రవచించినట్లుగా హక్కులు బాధ్యతల మధ్య సమతుల్యత అవసరమన్నారు. గర్వించదగ్గ పౌరుల కర్తవ్యాల నిర్వహణ ద్వారా దేశం మరింత బలోపేతం అవుతుందని అన్నారు. నవంబరు 26 రాజ్యాంగం ఆమోదం పొందిన రోజు సంతోషంతో పాటు బాధను కూడా కలిగిస్తోందని అన్నారు. 11ఏళ్ల క్రితం ఇదే రోజున ముంబయిలో ఉగ్రవాదులు సృష్టించిన మారణహోమం మనల్ని ఎంతో బాధకు గురిచేసిందన్నారు. ముంబయి పేలుళ్లలో చనిపోయిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు. గత 70ఏళ్లలో భారత్ ఎంతో సాధికారత సాధించిందని, ప్రజాస్వామ్యం బలోపేతమైందని అన్నారు.

బహిష్కరించిన విపక్ష పార్టీలు

మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుపై నిరసన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నేతృత్వంలో విపక్షాలు ఆందోళనకు దిగాయి. రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమానికి హాజరు కాకుండా కార్యక్రమాన్ని బహిష్కరించాయి. ప్రజాస్వామ్యాన్ని హత్య చేయకండి అంటూ బ్యానర్లను ప్రదర్శించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించండి అని నినాదాలు చేశారు. పార్లమెంట్‌లో జరుగుతున్న రాజ్యాంగ దినోత్సవానికి విపక్షాలు దూరంగా ఉన్నాయి. పార్లమెంట్ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆందోళన చేపట్టాయి. సోనియాగాంధీ రాజ్యాంగాన్ని చదువుతూ నిరసన వ్యక్తం చేశారు.

ట్రాన్స్ జెండర్స్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

డామన్ డయ్యు, దాద్రా నగర్ హవేలీ కేంద్రపాలిత ప్రాంతాలను కలుపుతూ లోక్సభలో కేంద్ర ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టింది. అలాగే లోక్సభలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ సవరణ బిల్లును ఆమోదించారు. దీంతో దేశంలోని నాలుగు నేషనల్ డిజైన్ ఇన్స్టిట్యూట్ లకు జాతీయ ప్రాధాన్యత కలిగిన సంస్థగా గుర్తింపు లభిస్తుంది. ఆంధ్రప్రదేశ్ మధ్యప్రదేశ్ అస్సాం హర్యానా రాష్ట్రంలోని ఎన్ ఐ డి లకు ఈ గుర్తింపు లభించింది. మరోవైపు ఎలక్ట్రానిక్ సిగరెట్ల నిషేధపు బిల్లుపై లోక్‌సభ చర్చను చేపట్టింది. ఇటు రాజ్యసభలో ట్రాన్స్ జెండర్స్ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. పలు పార్టీల నేతలు ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై విపక్ష పార్టీలు డివిజన్ కోరగా, ఓటింగ్లో వాటి అభ్యంతరాలు వీగిపోయాయి.

బాధ్యతల నిర్వహణపైనే ప్రాథమిక హక్కులు : ఉపరాష్ట్రపతి

ప్రాథమిక బాధ్యతల నిర్వహణపైనే ప్రాథమిక హక్కులు ఆధారపడి ఉన్నాయని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ప్రాథమిక హక్కులు బాధ్యతలు ఉమ్మడి గా లభిస్తాయని అన్నారు. పౌరులు తమ బాధ్యతల నిర్వహణ పైన అత్యంత శ్రద్ధ కనబరచాలని కోరారు. దేశ నిర్మాణం కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని పౌరులు అందరూ కలిసి భాగస్వాములు కావాలన్నారు. దేశ సమగ్రత, ఐక్యత అందరూ కాపాడాలి అన్నారు. 70 ఏళ్ల రాజ్యాంగ ప్రయాణంలో ఎమర్జెన్సీ మినహా మిగిలిన భాగమంతా సాఫీగా సాగిందన్నారు. కులమతాలకు అతీతంగా దేశాన్ని నిర్మించేందుకు రాజకీయ పార్టీలు ముందుకు రావాలన్నారు. స్వాతంత్ర సమరయోధులు సాధించిన స్వాతంత్రాన్ని ప్రమాదం లో వేయవద్దని విజ్ఞప్తి చేశారు. పార్లమెంటు, చట్టసభల్లో చర్చల నాణ్యత మరింత పెరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అమ్మ భాష కళ్లలాంటిదని.. ఇతర భాషలు కళ్లజోడులాంటివని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పార్లమెంటులో తెలుగులో వ్యాఖ్యానించారు. ప్రతిఒక్కరూ మాతృభాషను గౌరవించాలని..దాని పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అసరానికి అనుగుణంగా మన రాజ్యాంగ ఔన్నత్యాన్ని పదిలపరచుకుంటున్నామని తెలిపారు. అందులో భాగంగా ఇప్పటి వరకు రాజ్యాంగాన్ని 103 సార్లు సవరించిన విషయాన్ని గుర్తుచేశారు.

రాజ్యసభ గుర్తుగా రూ.250 స్మారక నాణెం

ఈ సందర్భంగా రాజ్యసభ 250వ సమావేశాల కు గుర్తుగా రూపొందించిన రూ. 250 విలువైన స్మార క నాణేన్ని రాష్ట్రపతి ఆవిష్కరించారు. 40 గ్రాముల బరువున్న ఈ నాణేన్ని పూర్తిగా వెండితో తయారు చేశారు. రాజ్యసభ 250 సమావేశాలకు గుర్తుగా 250 రూపాయల విలువైన స్మారక నాణెం, పోస్టల్ స్టాంపు ను, ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.

తెలంగాణ ప్రభుత్వము
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు సవరణ ప్రకటన

ఇ-ఎన్‌ఐటి నెం. 16/ఎన్.ఇ.(ఆర్ & బి) కవినఆర్/2019-20 తేది: 13-11-2019 లో ఒక(1) పని కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం క్రింద కోరబడిన ఆన్‌లైన్ టెండర్లకు దిగువ మార్పులు గమనించగలరు. బిడ్ సమర్పించుట ప్రారంభ తేది & సమయం: **ప్రకటించినది: 20-11-2019న సా॥4.00గం.లకు, చదువుకోవలసినది: 27-11-2019న సా॥4.00గం.లకు.** బిడ్ సమర్పించుట ముగింపు తేది & సమయం: **ప్రకటించినది: 27-11-2019న మ॥3.30గం.లకు, చదువుకోవలసినది: 04-12-2019న మ॥3.30గం.లకు.** కమర్షియల్ స్టేజ్ : **ప్రకటించినది: 27-11-2019న సా॥4.00గం.లకు, చదువుకోవలసినది: 04-12-2019న సా॥4.00గం.లకు.**

సం/- పర్యవేక్షక ఇంజనీర్ (ఆర్&బి) సర్కిల్, కరీంనగర్

Ro No.1776/CL/Advt/1/2019-20, Dt. 26.11.2019

తెలంగాణ ప్రభుత్వము
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

ఎటిఎన్ నెం. 5/2019-20 తేది: 08-11-2019

పని పేరు: నిర్మల్ జిల్లాలో జావ్రా-సోనారి రోడ్డు కొరకు డబల్ లేన్‌కు సింగిల్ లేన్ విస్తరించుట ద్వారా మెరుగుపరుచుట. **ఉప పని:** కి.మీ. 3/0 నుండి 17/0 వరకు జావ్రా - సోనారి రోడ్డులో రోడ్డు భద్రత ఇంటర్‌వెన్షన్ ఏర్పాటుచేయుట. **సుమారు అంచనా విలువ:** రూ.9.65 లక్షలు. టెండరుదారు టెండరు షెడ్యూళ్ళను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.eprocurement.gov.in వద్ద 25-11-2019 నుండి డౌన్‌లోడ్ చేసుకోగలరు. **టెండర్లు స్వీకరించుటకు చివరి తేదీ & సమయం:** 30-11-2019న మ॥3.30గం.ల వరకు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం పై చూడగలరు.

సం/- కార్యనిర్వాహక ఇంజనీర్ (ఆర్ & బి) డివిజన్, నిర్మల్

Ro No.1775/CL/Advt/1/2019-20, Dt. 26.11.2019

తెలంగాణ ప్రభుత్వము
అటవీ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

ఆర్‌సి. నెం.334/2019/ఎ8 (పార్టీషన్) తేది :18.11.2019

ములుగు వద్ద ఫారెస్ట్ కాలేజ్ మరియు రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ హైదరాబాద్ వద్ద మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తు కొరకు అల్యూమినియం పార్టిషన్ వర్క్ & అల్యూమినియం తలుపుల బిగింపుల కొరకు ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు విడుదల తేది:**26-11-2019.** బిడ్లు సమర్పించుటకు చివరి తేది: **04-12-2019న మ.1.00గం.లకు.** టెక్నికల్ బిడ్ తెరుచు తేది: **04-12-2019న మ.3.00 గం.లకు.** ఆర్థిక బిడ్ తెరుచు తేది:**05-12-2019న మ.12.00గం.లకు.** ప్రీబిడ్ సమావేశం తేది: **30-11-2019న మ.03.00గం.లకు.** తదుపరి వివరాలను www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, హైదరాబాద్ సర్కిల్ మరియు డీన్, ఎఫ్.సి.ఆర్.ఐ. హైదరాబాద్, ములుగు వద్ద

Ro No.1778/CL/Advt/1/2019-20, Dt. 26.11.2019

తెలంగాణ ప్రభుత్వము
సూపరింటెండింగ్ ఇంజనీర్, పిఆర్ రీజియన్, మెదక్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.హెచ్‌డి/కొటేషన్/1-5/2019-20 తేది : 25.11.2019

సంగారెడ్డి వద్ద జడిపి సమావేశము వద్ద ఫర్నిచర్, ఆడియో సిస్టం, అక్కౌస్టిక్స్, ఇంటీరియర్ డెకరేషన్, సెంట్రలైజ్డ్ ఎయిర్ కండిషన్ మరియు సిసి టివి కెమెరాల సరఫరా మరియు ఫిక్సింగ్ కొరకు కొటేషన్లు ఆహ్వానించబడుచున్నవి. ఇతర వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా https://tender.telangana.gov.in నందు 28.11.2019 నుండి పొందవచ్చును. కొటేషన్లు డౌన్‌లోడింగ్ మరియు అప్‌లోడింగ్ కొరకు చివరి తేది : 6.12.2019. ఫోన్ నెం.08452295457.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, పిఆర్ రీజియన్, మెదక్

Ro No.1765/CL/Advt/1/2019-20, Dt. 26.11.2019

ఫారం-A
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 6 క్రింద)
జిఇసి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ యొక్క ఋణదాతలకు గమనిక

సంబంధిత వివరములు

1.	కార్పొరేట్ డెటార్ పేరు	మెస్సర్స్ జిఇసి ప్రాజెక్ట్స్ లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటార్ నమోదు తేది	05-04-2004
3.	కార్పొరేట్ డెటార్ నమోదు కాబడిన / రిజిస్టర్ కాబడిన అథారిటీ	ఆర్‌ఓసి – హైదరాబాద్
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ ఐడెంటిటీ నెంబరు / లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటిఫికేషన్ నెంబరు	U45200TG2004PLC043015
5.	కార్పొరేట్ డెటార్ యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రిన్సిపల్ ఆఫీస్ (ఏదేని) చిరునామా :	సర్వే నెం.9(పి), సిఐఐ గ్రీన్ బిల్డింగ్స్ లైన్, హైటెక్ సిటీ, కొండాపూర్, హైదరాబాద్, తెలంగాణ, 500084, ఇండియా
6.	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి ఇన్‌సాల్వెన్సీ ప్రారంభ తేది	21-11-2019 (ది.25-11-2019 నుండి ఆర్డర్ అందుబాటులో ఉంది)
7.	ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ అంచనా ముగింపు తేది	18-05-2020
8.	ఇంటరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	మధుసూధన్ రావు గొసుగుంట & IBBI/IPA-001/IP-P00181/2017-18/10360
9.	బోర్డ్‌తో నమోదైన ప్రకారం ఇంటరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్ చిరునామా మరియు ఇ-మెయిల్	7-1-285, ఫ్లాట్ నెం.103, శ్రీ సాయి స్వప్న నందన అపార్ట్‌మెంట్స్, బల్కంపేట, సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్, తెలంగాణ-500038. ఇ-మెయిల్ : madhucs1@gmail.com
10.	ఇంటరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌తో సంప్రదించుటకు వినియోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	7-1-285, ఫ్లాట్ నెం.103, శ్రీ సాయి స్వప్న నందన అపార్ట్‌మెంట్స్, బల్కంపేట, సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్, తెలంగాణ-500038. ఇ-మెయిల్ :gkcirp@gmail.com, madhucs1@gmail.com
11.	క్లెయిమ్‌లు దాఖలు కొరకు చివరి తేది	09-12-2019
12.	ఇంటరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్ ప్రెజెంటేటివ్ షెడ్యూల్ 21లోని సబ్-క్లాజ్ (6A)లో కాకి (b) కింద ఏవిధ క్లెయిమ్స్ తరగతి	ఖాతా పుస్తకాల ధృవీకరణ ద్వారా గుర్తించబడతాయి
13.	తరగతిలో క్రెడిటార్స్ యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించుటకు గుర్తించబడిన ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ పేర్లు (ప్రతి తరగతి కొరకు మూడు పేర్లు)	ప్రస్తుతము వర్తించదు
14.	(a) సంబంధిత ఫారాలు మరియు (b) అధీకృత ప్రతినిధుల వివరాల లభ్యత :	వెబ్‌సైట్ : https://ibbi.gov.in/home/downloads భౌతిక చిరునామా : వర్తించదు

సేవింగ్స్ కంపెనీ లా ట్రిబ్యునల్, 21-11-2019న మెస్సర్స్ జిఇసి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించిందని ఇందుమూలంగా తెలియజేయడమైనది. మరియు ఆర్డర్ 25-11-2019న అందుబాటులో ఉంచబడింది. ఎంట్రీ నెం.10 వద్ద తెలిపిన చిరునామా వద్ద మెస్సర్స్ జిఇసి ప్రాజెక్ట్స్ లిమిటెడ్‌కు 09-12-2019న లేదా ఆలోగా రుజువుతో తమ క్లెయిమ్‌లను దాఖలు చేయవల్సిందిగా మెస్సర్స్ జిఇసి ప్రాజెక్ట్స్ లిమిటెడ్‌యొక్క ఋణదాతలను ఇందుమూలంగా కోరడమైనది. ఆర్థిక ఋణదాతలు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే రుజువుతో తమ క్లెయిమ్‌లు దాఖలు చేయాలి. ఇతర ఋణదాతలు అందరూ స్వయంగా, తపాలా ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా రుజువుతో క్లెయిమ్‌లు దాఖలు చేయవచ్చును. ఎంట్రీ నెం.12కు ఎదురుగా పేర్కొన్న ప్రకారం తరగతికి చెందిన ఒక ఫైనాన్షియల్ క్రెడిటార్, ఫారం CAలోని తరగతిలో (తరగతి నిర్దిష్ట వరసండి) అధీకృత ప్రతినిధిగా వ్యవహరించుటకు ఎంట్రీ నెం.13కి ఎదురుగా పేర్కొన్న ముగ్గురు ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ నుండి అధీకృత ప్రతినిధి యొక్క తమ ఛాయిస్‌ను తెలియజేయవలెను - ప్రస్తుతం వర్తించదు. తప్పుదోవ పట్టించే లేదా తప్పుడు రుజువులతో క్లెయిమ్‌లు సమర్పించినచో జరిమానాలు విధించబడును.

తేది : 27-11-2019
ప్రదేశం : హైదరాబాద్

ఇంటరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు సంతకం
సం/- మధుసూధన్ రావు గొసుగుంట

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. శాసనసభ ప్రాంగణంలోని మహాత్మాగాంధీ, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్‌ల విగ్రహాలకు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ , శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, మంత్రి సత్యవతి రాథోడ్ పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సచివాలయంలో రాజ్యాంగ ప్రవేశిక తొలిపలుకులను సచివాలయం సిబ్బంది చేత సాధారణ పరిపాలన శాఖ ప్రత్యేక కార్యదర్శి అధర్ సిన్హా చదివించారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకల ను కమిషన్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ళ శ్రీనివాస్ ప్రారంభించారు. ఉస్మానియా యూని వర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో సమాచార ప్రసార మంత్రిత్వ శాఖలోని రీజినల్ అవుట్‌రీచ్ బ్యూరో ఆధ్వర్యంలో ఛాయచిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఓయు రిజిస్ట్రార్ డాక్టర్ సి. హెచ్. గోపాలరెడ్డి ప్రదర్శన ప్రారంభించి, రాజ్యాంగ పీఠికను చదివారు. మహాత్మాగాంధీ లా కాలేజీలో ఏర్పాటు చేసిన 70 వసంతాల రాజ్యాంగం సదస్సును తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్‌ఛైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ ప్రారంభించారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ వ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అసెంబ్లీ ప్రాంగణంలోని సిఎల్పీ కార్యాయంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని సిఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క, ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధ : మంత్రి వేముల

రాజ్యాంగం స్ఫూర్తితో పీడిత, బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగ నియామకాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. దేశంలో పీడిత వర్గాలకు రిజర్వేషన్ల కల్పనకు కృషి చేసిన మహనీయుడు బి.ఆర్. అంబేద్కర్‌ను అందరూ గుర్తించుకోవాలన్నారు.

ప్రవర్తనా నియమావళి : మంత్రి సత్యవతి

ప్రజలందరికీ ప్రవర్తనా నియమావళి గ్రంథమే రాజ్యాంగమని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. రాజ్యాంగం లో పొందుపర్చిన హక్కులు, బాధ్యతల స్ఫూర్తితో అధికారులు పనిచేయాలన్నారు.

లివింగ్ డాక్యుమెంట్ : వినోద్ కుమార్

ప్రపంచ దేశాల్లోనే భారత రాజ్యాంగానికి విశిష్టత ఉందని, లివింగ్ డాక్యుమెంట్ అని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 వలనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు.

రాజ్యాంగం గొప్ప గ్రంథం : స్పీకర్ పోచారం

నూటముప్పై కోట్ల మంది భారతీయులకు రాజ్యాంగం గొప్ప గ్రంథమని, ప్రజాప్రతినిధులందరూ రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ఆ స్ఫూర్తితోనే పనిచేస్తున్నారని అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాజ్యాంగం స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేశం అబ్బురపరిచే విధంగా తెలంగాణ రాష్ట్రం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాల ను అమలు చేస్తుందన్నారు.

రాజ్యాంగం గొప్ప వరం : మండలి ఛైర్మన్

భారత దేశానికి రాజ్యాంగం గొప్ప వరంలా ఉందని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. రక్తం చుక్క చిందకుండా ప్రజాస్వామ్య యుతంగా ప్రభుత్వాలను మార్చే శక్తి రాజ్యాంగం కల్పించిందన్నారు. హిందువులకు భగవద్గీ త, ముస్లిలకు ఖురాన్, క్రైస్తవులకు బైబిల్ ఉంటుందని, కానీ భారత దేశంలోని అన్ని కులాలు, మతాల వర్గాల వారికి ఒకే గ్రంథం గా రాజ్యాంగం ఉందని ఆయన తెలిపారు.

భాజపా కార్యాలయంలో సంవిధాన్ దివస్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: పార్టీ జాతీయ నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర భాజపా కార్యాలయంలో సంవిధాన్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు భాజపా రాష్ట్రప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తి తెలిపారు. పార్లమెంట్‌లో రాష్ట్రపతి, ప్రధానమంత్రి, లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ స్పీకర్లు చేసిన ఉపన్యాసాలను భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్క్రీన్లపై వీక్షించడం జరిగిందని ఆయన వెల్లడించారు. రాజ్యాంగం 70 వసంతాలు పూర్తి చేసిన సందర్భంగా అంబేద్కర్ సేవలను స్మరిస్తూ గ్రామగ్రామాన్న ఏడాది పొడవున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈనెల 27 నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు మేధావులతో సదస్సులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

మాసాబ్ ట్యాంక్‌లోని పౌర సంబంధాల శాఖా కార్యాలయంలో భారత రాజ్యాంగ 70వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించిన దృశ్యం.